# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :232 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 20-11-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే చేయాలి

మహబూబ్‌నగర్,నవంబర్ 19: గ్రామంలో ఉన్న ఏ ఒక్క ఇంటిని వదలకుండా కుటుంబ సభ్యుల వివరాలు, కులం, ఉప కులం తప్పకుండా నమోదు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా రాంచద్రాపురం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లతో కలసి సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నంబర్ లేని ఇండ్లకు, బై నంబర్ వేసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమగ్ర కుల గణన, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని

## విజయ్ మాల్యా, నీరవ్‌లను అప్పగించండి..



రియో డి జనిరో:భారత్ నుంచి పారిపోయి బ్రిటన్‌లో తల దాచుకుంటున్న ఆర్థిక నేరగాళ్లు విజయ్‌మాల్యా, నీరవ్ మోదీలను అప్పగించాలని ఆ దేశ ప్రధానిని పీఎం మోదీ కోరారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న జీ20 సదస్సులో భాగంగా వివిధ దేశాల అధినేతలతో ప్రధాని మోదీ భేటీ అవుతున్నారు. ఆర్థిక నేరగాళు విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను భారత్‌కు అప్పగించాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో జరిగిన సమావేశంలో మోదీ కోరారు. వారితో పాటు పన్ను ఎగవేత, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్యవర్తి సంజయ్ భండారీని కూడా రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.తప్పుడు ఎల్‌వోయూలతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను నీరవ్ మోదీ మోసగించిన వైనం 2018లో వెలుగుచూసింది. ఈ కేసును సీబీఐ, ఈడీ విచారిస్తున్నాయి. దర్యాప్తులో భాగంగా నీరవ్ ఆస్తుల్ని ఈడీ స్వాధీనం చేసుకుంది. 2018 డిసెంబర్‌లో నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. దీంతో అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో 2019 మార్చిలో నీరవ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. అతన్ని భారత్‌కు అప్పగించేందుకు ఈ ఏడాది బ్రిటన్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తనను భారత్‌కు అప్పగించే విషయాన్ని సవాలు చేస్తూ నీరవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అక్కడి కోర్టు కొట్టివేసింది.మరోవైపు విజయ్ మాల్యా భారత్‌లో రూ.9వేల కోట్ల మేరకు బ్యాంకు రుణం ఎగవేశాడు. ఈ కేసులో సీబీఐ ముంబయిలోని కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్ ప్రకారం లిక్కర్ కింగ్ విదేశాల్లో భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు పేర్కొంది. ఆ తర్వాత భారత్‌ను వీడి అతడు పారిపోయినట్లు తెలిపింది.ఈ ఆర్థిక నేరగాళ్ల అప్పగింత విషయంలో బ్రిటన్ ప్రభుత్వం తొలినుంచి సానుకూల వ్యాఖ్యలే చేస్తోంది. వారిని అప్పగించేందుకు అక్కడి ప్రభుత్వం ఆదేశించినప్పటికీ.. కొన్ని న్యాయపరమైన అంశాల వల్ల ఈ ప్రక్రియ 'క్లిష్టతరం'గా మారుతోంది. నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలని తామూ కోరుకుంటున్నామని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ గతంలోనే స్పష్టంచేశారు. భారత్ నుంచి ప్రతిభ గల వ్యక్తులు రావడానికి తామెప్పుడూ ఆహ్వానం పలుకుతామని, అదే సమయంలో తమ న్యాయవ్యవస్థను ఉపయోగించుకొని భారతీయ చట్టాల నుంచి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ స్వాగతించబోమని వ్యాఖ్యానించారు.గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచినుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

## రాజకీయ లబ్ధి కోసమే లగచర్ల ఘటన



హైదరాబాద్ : రాజకీయ లబ్ధి కోసమే లగచర్ల ఘటనకు కారణమని, అక్కడ అమాయకులను రెచ్చగొట్టి అధికారులపై దాడులకు ప్రేరేపించారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క విపక్షాలపై విరుచుకుపడ్డారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో నేడు మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో లాగా రైతుల నుంచి బలవంతంగా భూములను ప్రజా ప్రభుత్వం లాక్కోవడం లేదన్నారు. రాష్ట్రంలో అసైన్ చేసిన 24 లక్షల ఎకరాల్లో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పదివేల ఎకరాలకు పైబడి రైతుల నుంచి బలవంతంగా గుంజుకొని లే అవుట్ చేసి అమ్ముకున్న దుర్మార్గులు మీరు కాదా? అని ప్రశ్నించారు.లగచర్లలో హింసను ప్రేరేపించి దాడులకు పురిగొల్పుతున్నది మీరు అంటూ బిఆర్ఎస్ పై నిప్పులు చెరిగారు. అభివృద్ధి జరగాలని ఆలోచన చేస్తున్నది సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. భూములు కోల్పోయే వారిని అన్ని రకాలు ఆదుకుంటామన్నారు భట్టి విక్రమార్క. అందరికీ నచ్చ చెప్పే పరిశ్రమలకు భూమి తీసుకుంటామన్నారు. కొద్దిమంది రాజకీయ నేతలు కుట్రలతో అమాయకులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.

దేశం కోసం ఇందిరాగాంధీ జీవితం అంకితం .

దేశం కోసమే మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన జీవితాన్ని అంకితం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భారతదేశాన్ని అస్థిరపరచాలి, దేశాన్ని విభాజించాలి అనుకునేవాళ్లు ఇందిరా చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఇందిరా గాంధీ తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తు చేశారు.

20 సూత్రాలతో సమాజానికి పునాదులు

దివంగత ప్రధాని ఇందిరా గాంధీ భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, 20సూత్రాల అమలుతో సమసమాజానికి పునాదులు వేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విదేశీ విధానంలో ఔనత్యాన్ని తీసుకువచ్చి ప్రపంచంలో భారత్‌ను గొప్ప దేశంగా నిలబెట్టారని గుర్తు చేశారు. దేశం కోసం జాతి కోసం నిత్యం పరితపించిన ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు. దేశ సుస్థిరత కోసం ఆమె చివరి రక్తపు బొట్టు ఉపయోగపడుతుందని చాటి చెప్పిన ఉక్కు మహిళ అని అన్నారు.

పేదల్లో వెలుగులు నింపారు..

ఇందిరాగాంధీ భారతదేశంలో పుట్టడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని భట్టి అన్నారు. అనేక సంస్థలు తీసుకువచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని, అందుకే ఇందిరా గాంధీ మార్గాన్ని ప్రజా ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం అభివృద్ధిలో అందరికీ సమానమైన అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు చెప్పామన్నారు. ఈ ఏడాది కాలంలో చేసి చూపిస్తున్నామని అన్నారు. ఇందిరా స్ఫూర్తితోనే రాహుల్ గాంధీ దేశంలో కులగణన సర్వే జరగాలని ఎన్నికల్లో చెప్పిన విధంగా కులగణన సర్వేను ప్రారంభించామని అన్నారు. రాష్ట్రంలో కులగణన నిబద్ధతతో, శాస్త్రీయంగా జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం తయారు చేసే ప్రణాళికలకు ఈ సర్వే దోహదపడుతోందన్నారు. కుల గణన సర్వే పూర్తి తర్వాత ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో దేశానికి ఈ రాష్ట్రం రోల్ మోడల్ గా ఉండబోతుందని చెప్పారు.

ఇందిరమ్మ స్ఫూర్తితోనే మహిళలకు పథకాలు

ఇందిరమ్మ స్ఫూర్తితో మహిళలకు పథకాలు అందిస్తున్నామన్నారు భట్టి విక్రమార్క. అధికారంలోకి రాగానే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఫ్రీ బస్సు కోసం నెలకు రూ. 400 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఆశయ స్ఫూర్తితో ముందుకెళ్తున్నామన్నారు భట్టి. గతం తెలియని వారే ఇందిరమ్మ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. దేశాభిమానం లేనివారే ఇందిరమ్మపై విమర్శలు చేస్తున్నారన్నారు. దేశం కోసం ప్రాణాలను తృణపాయంగా వదిలేసిన గొప్ప చరిత్ర ఇందిరా ఫ్యామిలీదన్నారు.బలహీన వర్గాల కోసమే సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నామన్నారు భట్టి. రాష్ట్ర ప్రజలందరికీ వనరులు అందజేయడానికే సర్వేచేస్తున్నామన్నారు భట్టి. యావత్ భారతదేశం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు సమానంగా అందాలనేది సర్వే ఉద్దేశమన్నారు.బీజేపీ నేతలు ఊహల్లో బతుకుతున్నారని.. దేశాన్ని విభజించి రాజకీయంగా లబ్ధి పొందే కుట్రపన్నుతున్నారని విమర్శించారు భట్టి. బీజేపీ చెప్పిన ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పేదల అకౌంట్లో 15 వేలు వేస్తామని మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిచ్చే బాధ్యత కాంగ్రెస్ దన్నారు. జాబ్ క్యాలెండర్, యూపీఎస్ సీ తరహాలో ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. వరంగల్ లో ఇందిరా శక్తిని చాటి చెబుతామన్నారు భట్టి.

## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ,నవంబర్19: పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల



సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

## ఏపీ అసెంబ్లీలో అడుగుపెట్టిన డాక్టర్ వైఎస్ సునీత



అమరావతి, నవంబర్ 19: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె, డాక్టర్ వైఎస్ సునీత రెడ్డి మంగళవారం ఏపీ అసెంబ్లీ వెళ్లారు. హోంమంత్రి వంగలపూడి అనితతో సునీత భేటీ అయ్యారు. వైఎస్ వివేకా హత్య కేసుపై చర్చించారు. అలాగే సీఎంవో అధికారులతోనూ ఆమె భేటీ అయ్యారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయానికి వచ్చిన సునీత.. సీఎంవో అధికాకారుతో సమావేశమై.. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై చర్చించారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి.. జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అదే విధంగా సుప్రీం కోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుకు సంబంధించి కేసు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అఫిడవిట్ వేయడంతో పాటు.. ఈ కేసు దర్యాప్తులో పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ముందుగా హోంమంత్రి అనితతో మాట్లాడిన సునీత.. ఆపై సీఎంవో కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించారు. తన తండ్రి హత్య కేసులో పురోగతికి సంబంధించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోర్టు కేసులు, దస్తగిరి జైలు అధికారులకు రాసిన లేఖలపై అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి స్పందన రావాలని కోరుతున్నారు. తన తండ్రి హత్య కేసులో నిజమైన దోషులను శిక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు వైఎస్ సునీత విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఇదే అంశానికి సంబంధించి హోంమంత్రి అనితతో కూడా వైఎస్ సునీత మాట్లాడినట్లు సమాచారం. మరోవైపు వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో అవినాష్‌కు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సునీత సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై కొద్దిసేపటి క్రితమే సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ మొదలైంది. దీంతో పాటు సీబీఐ అధికారి రాంసింగ్‌పై దాఖలైన ప్రైవేట్ కంప్లెయింట్‌పైన విచారణ జరుగుతోంది. పిటిషనర్లతో కుమక్కై పదేపదే హింసిస్తున్నారంటూ రాంసింగ్‌పై వెంకటకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై అలాగే నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, సునీతలపై దాఖలైన కేసులపైనా విచారణ జరుగుతోంది. సునీత, రాజశేఖరరెడ్డిల తరపున సీనియర్ కౌన్సిలర్ సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తున్నారు. అయితే సీబీఐ తరపున అలాగే అవినాష్ తరపున ఎవరూ హాజరుకాలేదు.

## ఢిల్లీని ఇంకా రాజధానిగా కొనసాగించాలా..?



న్యూఢిల్లీ, దేశ రాజధానిలో వాయు కాలుష్యం (వాయు కాలుష్యం) ప్రమాదకర స్థాయిలో ఉన్న విషయం. గాలి నాణ్యత సూచీ ఏకంగా 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వాయు కాలుష్యానికి తోడు రాజధాని నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో పరిస్థితి అధ్వానస్థాయికి చేరింది. వాయు కాలుష్యం కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ రాజధానిలో గాలి కాలుష్యంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ (శశి థరూర్) స్పందించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీని రాజధాని నగరంగా కొనసాగించాలా..? అంటూ ప్రశ్నించారు.ఢిల్లీ ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరంగా నిలిచిందని థరూర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగినట్లు చెప్పారు. అత్యంత కాలుష్య నగరాల్లో రెండో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాతో ప్రస్తుతం.. ఢిల్లీలో ప్రమాదకర స్థాయి ఐదు రెట్లు అధికంగా ఉంది. రాజధానిలో గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.. కేంద్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. నవంబర్ నుంచి జనవరి వరకూ ఈ నగరం నివాసానికి అనుకూలంగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన కాలంలోనూ ఇక్కడ జీవనం సాగించడం అంతమాత్రమేనన్నారు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా కొనసాగించాలా..? అంటూ శశిథరూర్ ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.

500 మార్క్‌ను తాకిన గాలి నాణ్యత సూచి..

ఢిల్లీలో వాయుకాలుష్యం (వాయు కాలుష్యం) ప్రమాదకరస్థాయికి చేరింది. తాజాగా ఢిల్లీ ఎన్సీఆర్‌లో గాలి నాణ్యత సూచి 500 మార్క్‌కు చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (వాయు నాణ్యత సూచిక) 494గా నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధికం. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో ప్రజలు కళ్ల మంటలు, దురద, గొంతు నొప్పితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.రాజధాని ప్రాంతమంతటా గాలి నాణ్యత క్షీణించింది. నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీనితో కాలుష్యం పెరిగింది. మంగళవారం ఉదయం పలు ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ లెవల్ 500 మార్క్‌ను తాకాయి. ఇది సివియర్ ప్లస్ కేటగిరీని సూచిస్తుంది. ద్వారకలో అత్యల్పంగా 480గా నమోదైంది. సోమవారం కూడా ఢిల్లీలో కాలుష్యం ఇదే స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. ఇవాళ రెండో రోజు కూడా దట్టమైన పొగమంచు కారణంగా భారత వాతావరణ శాఖ (IMD) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

### రోజుకో చావుతో తెల్లవారుతోంది..

హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం

## విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు

కరీంనగర్, నవంబర్ 19: విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు. విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తుస్సుమన్నదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం



ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

బుధవారం 20-11-2024

# దోచుకునేవాళ్ల వద్ద అడుక్కోవడమా?

దేశీయ ఉత్పత్తులను ఘోరంగా నిర్లక్ష్యం చేస్తున్న దేశ, రాష్ట్ర పాలకులు, ఆయా పాలక వర్గాల ప్రతినిధులు ఇతర దేశాలకు వెళ్లి మా దేశం, మా రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామం.. రండి పెట్టుబడులు పెట్టండి అని అభ్యర్థిస్తున్నారు. నిజానికి వీరు అభ్యర్థిస్తున్న దేశాలన్నీ, భారతదేశాన్ని రెండు శతాబ్దాలుగా దోచుకున్నవే. భారతదేశాన్ని దోచుకున్న దేశాల్లో బ్రిటన్, కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలున్నాయి. మన దేశాన్ని దోచుకున్న సామ్రాజ్యవాద శక్తులనే వెళ్లి మా దేశంలో పెట్టుబడులు పెట్టండి అని అడగకుండా మన దేశంలో ఉత్పత్తి అవుతున్న అనేక ఆహారోత్పత్తి సాధనాలను విస్తృతం చేసి ప్రజల్లో జనజీవన సంస్కృతి విప్లవాన్ని తీసుకురావాలని అంబేద్కర్ చెప్పాడు. రైతు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధర లేక అల్లాడిపోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చిన వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో ఉంటుంది.భారతదేశం ఈనాడు ఆర్థిక సామాజిక దోపిడీతో అణచివేయబడుతుంది. దేశీయ ఉత్పత్తులను దేశ, రాష్ట్ర పాలకులే నిర్లక్ష్యం చేస్తున్నారని మనకు అర్థం అవుతుంది. భారతదేశంలో 40 కోట్ల మందికి ఉండటానికి జాగ లేదు. 70 కోట్ల మందికి సాగుభూమి లేదు. గ్రామీణ వ్యవసాయం తగ్గిపోతూ వస్తుంది. నాబార్డ్ నివేదిక ప్రకారం గ్రామీణ భారతంలో 56.7 శాతం కుటుంబాలే ఇప్పుడు సాగు రంగంలో ఉన్నాయి. అందులోనూ చిన్న, సన్నకారు రైతుల సంఖ్యే ఎక్కువ. దేశవ్యాప్తంగా వ్యవసాయ కుటుంబాల చేతిలో ఎక్కువ భూముల్లేవు. కార్పొరేట్ సంస్థ చేతుల్లోకే ఎక్కువ భూములు పోతున్నాయి. నిజా నికి భారతదేశంలో వ్యవసాయం తగ్గిపోవడానికి కారణం పాలకుల కుటిలనీతే. కొంతమంది పాలకులు వ్యవసాయం దండగా అని ప్రచారం కూడా చేస్తున్నారు. కానీ భారతదేశం వ్యవసాయక దేశం. ముఖ్యంగా గిరిజనులు, దళితులు ఇంకా 90% కంటే ఎక్కువ వ్యవసాయ కూలీలుగానే జీవిస్తున్నారు.

దళితుల పేదరికం రెట్టింపు

నిజానికి 1989 నుంచి దళిత గిరిజన పల్లెలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో నేడూ అంతే విస్తీర్ణం లో జీవిస్తున్నారు. ఒక కుటుంబంలో ఈలోపు జీవించిన కుటుంబ సభ్యుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఒంటి నిట్టాడి ఇంట్లో 5 కుటుంబాలు జీవించేవారు ఉన్నారు. ప్రతి గుడిసెల్లో 3 కుటుంబాలకు పైగా ఉన్నాయని ప్రభుత్వాలకు తెలియడం లేదు. అవి పెను మురుగువాడలుగా మారిపోయాయి. నిజానికి భార్యభర్తలకు కూడా ప్రైవసీ లేదు. అందుకనే మొత్తం భారతదేశంలో ఈనా డు అనారోగ్యం పెరగడానికి కారణం.?ఇక ఒక సెంటు భూమి కూడా ఇవ్వకూడదనే కుల వివక్ష పూరితా అగ్రకుల రాజ్యాధిపత్య భావనే..! ఒక ఇంట్లో వంద బల్బులు వెలుగుతున్నవారు ఉ న్నారు. ఒక ఇంట్లో ఒక బల్బు కూడా లేనివారు ఉన్నారు. చీకట్లో మగ్గుతున్న వారి సంఖ్య పెరుగుతుందని, సర్వేలు చెప్తున్నాయి. దళితులను పేదరికంలోనే ఉంచాలి. వారికి భూములు పంచకూడదని, పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు పెట్టకూడదని. వారు అస్తిపంజరంలా జీవించాలి అని అగ్రకుల పాలకులు భావిస్తున్నారు. నిజానికి మధ్య తరగతి రైతు కూడా వ్యవసాయం చేయలేని పరిస్థితులకు నెట్టబడుతున్నాడు. మధ్య తరగతి జీవన సంక్షోభంలోకి రైతు వెళుతున్నాడు.

ఆకలి సూచీలో 105వ స్థానం

ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో) పరిశీలన ప్రకారం 74.1 శాతం భారతీయులు పోషకాహారాన్ని పొందలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారు. ఇందులో దళిత గిరిజనులు ఎక్కువ. దళిత గిరిజనులకు పౌష్టికాహార లోపం పెరగడం వల్ల వారి పిల్లలకు రక్తలేమి పెరగడం వల్ల కడుపులు బూరల్కై, కాళ్లు సన్నబడి బతుకు భారమై, పిల్లలను పెంచలేని స్థితిలో వారు ఎటో వెళ్లిపోయి అనాథలుగా మిగిలిపోతున్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారతావని స్వయం సమృద్ధి సాధించింది. 2023–24లో 33.2 కోట్ల టన్నుల తిండిగింజల దిగుబడిని కళ్ల జూసింది. 3.89 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అలరారుతోంది. అయితే ధాన్యాలు సమృద్ధిగా పండు తున్నా ప్రభుత్వం బియ్యం 80 కోట్ల మందికి ఇచ్చే పరిస్థితి ఎందుకొచ్చింది. 2024 ప్రపంచ ఆకలి సూచీలో 127 దేశాల సరసన 105వ స్థానంలో నిలిచి పరువు తీసింది. పోషకాహార లేమి, పిల్లల్లో ఎదుగుదల లోపాలు, శిశు మర ణాల లెక్కల ఆధారంగా రూపొందించే ఈ సూచీ లో ఇండియా ఎందుకు ఏటా చతికిల పడు తోంది. ఐసిడీఎస్‌లో లోపాల పరిహరణ తదితరాలపై ప్రభుత్వాలు దృష్టి సారించనంత కాలం జన భారతం భవిత గిడసబారిపోతూనే ఉంటుం ది. మన ఆహార ధాన్యాలు ఓడల నిండా ఎగుమతి చేసి ప్రపంచంలో సుమారు 150 దేశాలకు కడుపునిండా మన రైతు అన్నం పెట్టగలుగుతున్నాడు. అన్నదాతను ఆదు కుంటే దేశ పురోగతి అధికమవుతుంది. జీవన సౌందర్యం ఆహారం సంపూర్ణంతోనే ఉంటుంది. అలాంటి సుఖ సంతోషాలు అందించే రైతు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధర లేక అల్లాడిపోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చిన వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో ఉంటుంది.

అభివృద్ధికి అంబేడ్కర్ పంథానే మార్గం!

భారతదేశానికి ఆర్థిక సామాజిక వాణిజ్య శాస్త్రాన్ని రూపొందించిన డా?బి.ఆర్.అంబేడ్కర్ వ్యవసాయాన్ని విస్తృతి చేయాలని, మన దేశంలో వున్న నదులను అనుసందానం చేయాలని, దేశీయ పరిశ్రమలను పెంచాలని, దేశీయ సంపదను పెం చాలని ప్రతి మనిషికి పని కల్పించాలని, ప్రజలు సోమరుల్కైతే దేశం దారిద్ర్య దావానాలంలో దహించబడుతుందని చెప్పారు. సోమరితనం దేశానికి శత్రువు అని, పాలకులు నిరంతరం ప్రజలను ఉత్సాహపరుస్తూ, ఉత్తేజపరుస్తూ, బలహీనతలను నివారిస్తూ, ఉత్పత్తి రంగంలో, సాంకే తిక రంగంలో ప్రజలను ఇన్వాల్వ్ చేస్తూ ముందు కు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. మన దేశాన్ని దోచుకున్న సామ్రాజ్యవాద శక్తులనే వెళ్లి మా దేశంలో పెట్టుబడులు పెట్టండి అని అడగ కుండా మన దేశంలో ఉత్పత్తి అవుతున్న అనేక ఆహారోత్పత్తి సాధనాలను విస్తృ తం చేసి ప్రజల్లో జనజీవన సంస్కృతి విప్లవాన్ని తీసుకురావాలని అంబేడ్కర్ చెప్పాడు. అంబేడ్కర్ ఆలోచనలతో ముందుకు వెళ్లినప్పుడే భారతదేశం సామా జిక ఆర్థిక సౌభాగ్యాన్ని కలిగి వుంటుందని పాలకవర్గాలు ఆయన ఆలోచనలను అధ్యయనం చేసి కుల నిర్మూలనకు, పేదరిక నిర్మూలనకు పాటు పడతారని ఆశిద్దాం.

# కాళేశ్వరం లేకపోయినా.. రికార్డుస్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి




హైదరాబాద్,కాళేశ్వరంతో కోటి ఎకరాలకు నీరు ఒక అందమైన అబద్ధంగా మారిపోయిందా.. రైతులను ఊహల్లో తేలేలా చేసిందా.. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోయి చేతులెత్తేసినా మన రైతులు ఎలా నిలబడ్డారు? గతంలో కంటే రికార్డు స్థాయిలో ధాన్యం ఎలా పండించగలిగారు? నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? తెరవెనుక ఏం జరిగింది? అసలేం జరిగిందో అన్నీ డీకోడ్ చేద్దాం.గత ప్రభుత్వం హయాంలో తుమ్మినా దగ్గినా కాళేశ్వరం మాట ఎత్తేవారు. ఆ కాళేశ్వరంతోనే రైతులు రికార్డులు సృష్టించారని చెప్పుకున్నారు. సీన్ కట్ చేస్తే ఈ ఏడాది జరిగిందేంటో చూస్తున్నారుగా%ూ% కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీరు లేకపోయినా రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి అయిందని తేలింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా ఈ ఏడాది 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయింది.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్లనే రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరిగిందని ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడేం సమాధానం చెబుతారన్నది ప్రశ్న. గతంలో కోటి 46 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రాగా ఈ ఏడాది 66.77 లక్షల ఎకరాల్లో కోటి 53 లక్షల టన్నుల ధాన్యం దిగుబడితో అసలు కాళేశ్వరానికి, వరి ఉత్పత్తికి సంబంధమే లేదన్నది తెలంగాణ ప్రజలు, రైతులకు క్లారిటీ వచ్చింది. సో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటేసి మరీ ఉత్పత్తి సాధిస్తోంది తెలంగాణ. ధాన్యం దిగుబడిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఎదిగింది.రైతులు శ్రమజీవులు. ఏదైనా అనుకుంటే లక్ష్యాన్ని సాధిస్తారు. వరి వేస్తే ఉరే.. సన్నాలు వస్తే అంతే సంగతి అని బెదిరించడం కాదు.. ఎలా చేస్తే బాగుంటుందో విడమరిచి చెబితే రికార్డులు వారంతట వారే సృష్టిస్తారనడానికి ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తే నిదర్శనం. సన్న రకాల సాగు 25 లక్షల ఎకరాల నుంచి 40లక్షలకు పెరగడానికి ప్రభుత్వ చర్యలే కారణం. అలాగే దొడ్డు రకం వరి సాగు 41 లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే కాదు బోనస్ కోసం ఇప్పటికే 33 కోట్ల రూపాయలు విడుదల కూడా చేశారు.అటు %ఖీజ×% కూడా పారాబాయిల్డ్ రైస్ కొనబోమని తేల్చేసింది. సో ఈ పరిస్థితుల్లో రైతులు దొడ్డు బియ్యం పండించినా పెద్దగా ఉపయోగం ఉండదన్న ఉద్దేశంతో సన్నాలకు బోనస్ ప్రకటించి ఆ దిశగా రైతులను మళ్లించింది. దిగుబడులు తక్కువగా ఉన్నా.. తెగుళ్ల బెడద ఉన్నా సన్నాలే పండించారు రైతు. కారణం దొడ్డు బియ్యానికి పెద్దగా డిమాండ్ లేకపోవడమే. దాన్ని రైతులకు అర్థమయ్యేలా వివరించడంలో రేవంత్ సర్కారు సక్సెస్ అయింది. నమ్మకం కలిగించడం అంటే ఇదీ. గతంలో కేసీఆర్ మాత్రం వరి వేస్తే ఉరే అన్నారు. సన్నాలు వేస్తేనే కొంటామన్నారు. రైతులను ఒప్పించడం ఇలానా అన్న ప్రశ్నలు అప్పట్లో వచ్చాయి.ఇక ధాన్యం కొనుగోళ్లపైనా గత సర్కార్ హయాంలో చాలా గొప్పలు చెప్పుకున్నారు. కరోనా టైంలో అయితే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కొన్నామన్నారు. ఇప్పుడు ప్రభుత్వం కొంటున్నా సరే.. ఏమీ లేదు అంతా తుస్సే అని ప్రచారం చేస్తుండడంపై మంత్రులు ఫైర్ అవుతున్నారు. గత ఏడాది ఈ టైంలో 9.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే.. ఈ ఏడాది 9.58 లక్షలు మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగింది కూడా. సో మ్యాటర్ ఏంటంటే.. కిలో బియ్యం ఉత్పత్తికి 5000 లీటర్ల నీరు అవసరం. మరి ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అన్నిటినీ మందు కాళేశ్వరమే అని చెప్పుకున్నారు కదా.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లేకపోయినా, రిజర్వాయర్లను నింపకపోయినా.. ఎలా పండిందన్న పాయింట్ తో బీఆర్ఎస్ కు కౌంటర్ వేస్తున్నారు మంత్రులు.గతంలో వరి ఎక్కడ పండినా అది కాళేశ్వరం ఘనతే అని చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు పండిన రికార్డు ధాన్యం ఉత్పత్తికి ఇచ్చే జవాబు ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. కిలో బియ్యం ఉత్పత్తికి 5 వేల లీటర్ల నీరు అవసరం. ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి? రిజర్వాయర్ గేట్లు ఎత్తేసే ఉన్నాయి. ఎత్తిపోతలు జరగలేదు. అయినా మ్యాజిక్ ఎలా జరిగింది? ఇన్నాళ్లూ కాళేశ్వరం పేరు చెప్పి మభ్యపెట్టారా అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

గత ప్రభుత్వ హయాంలో మాటకు ముందు కాళేశ్వరం. మాటకు వెనుక కాళేశ్వరం అన్నట్లుగా పరిస్థితి ఉండేది. కాళేశ్వరం వల్లే కోటి ఎకరాల్లో సాగంటూ డబ్బా కొట్టుకున్న పరిస్థితి. నిజానికి కోటి ఎకరాలకు నీరు చేరదని, ఇవ్వడం అసాధ్యమని కేసీఆర్ సహా అందరికీ తెలుసు. కానీ రైతులను మభ్యపెట్టొచ్చు అన్న కాన్సెప్ట్ తో వెళ్లారన్న పాయింట్ తెరపైకి వస్తోంది. కాళేశ్వరం లేకపోతే ధాన్యం ఉత్పత్తి పెరిగేది కాదని చెప్పుకున్న గులాబీ లీడర్లు ఇప్పుడు రికార్డు స్థాయి ధాన్యం ఉత్పత్తికి జవాబేమిస్తారన్న ప్రశ్నలైతే వస్తున్నాయి.కాళేశ్వరం కలరింగ్ తో 13 జిల్లాలు, 31 నియోజకవర్గాలు, 121 మండలాలు 1698 గ్రామాలకు లబ్ది అంటూ ఆహా ఓహో అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ఆనకట్టలు, 22 లిఫ్టులు, 21 భారీ పంప్ హౌస్‌లు, సొరంగ మార్గాలు వీటన్నింటిని 36 నెలల టైంలోనే పూర్తి చేశామని బీఆర్ఎస్ అప్పట్లో క్లెయిమ్ చేసుకుంది. హడావుడిగా పనులు చేసిన శ్రద్ధ, పంటలకు నీళ్లివ్వడంలో మాత్రం లేకుండా పోయిందన్న విమర్శలు ప్రాజెక్టు కుంగడంతో మరింత పెరిగాయి. 28 ప్యాకేజీలు, 7 మెగా లింకులతో నిర్మించిన కాళేశ్వరానికి లక్ష కోట్లు ఖర్చయింది. పైగా అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి కట్టారు. ఇంత చేస్తే కాళేశ్వరం చుక్క నీరు లేకపోయినా వరి ధాన్యం ఎలా పండిందన్నదే అసలు పాయింట్.నా చేను దాకా నీరు రావాలనేది ప్రతి రైతు ఆకాంక్ష. రైతుల ఉద్వేగాలకు గాలం వేసి కాళేశ్వరం కట్టడంలో సక్సెస్ అయిన కేసీఆర్.. అదే మేడిగడ్డ కుంగడం ఓటమికి కారణమైంది. కాళేశ్వరం ప్రపంచంలోనే భారీ ఎత్తిపోతల పథకం. ఇంజనీరింగ్? మార్వెల్. కేసీఆర్ ?అపర భగీరథుడు, ఆయనే కాళేశ్వరం చీఫ్? ఇంజనీర్, కాళేశ్వరం మోటార్లు బాహుబలి మోటార్లు అని అంతా ఆహా ఓహో అన్నారు. కానీ ఏమైంది? మేడిగడ్డ కుంగింది. అన్నారం, సుందిళ్లలో బుంగలు పడ్డాయి. గతంలో వరదలకు బాహుబలి మోటార్లు మునిగిపోయాయి. దీంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ అంతా ఓ స్క్రాప్ మాదిరిగా తయారైందన్న విమర్శలు మరింత పెరుగుతున్నాయి.ప్రాణహిత తుమ్మిడిహెట్టిని కాదని కాళేశ్వరం కట్టారు. ఇది సుస్థిర ప్రాజెక్ట్? అసలే కాదు అని చాలా మంది మొత్తుకున్నారు. కానీ కేసీఆర్ ఎవ్వరి మాట కూడా లెక్కచేయలేదు. అద్భుతాలు సృష్టిస్తానన్నారు. కాళేశ్వరం కట్టారు. వరి దిగుబడి పెరగడానికి కారణం అదే అన్నారు. కానీ ఇప్పుడు కాళేశ్వరం పూర్తిగా చేతులెత్తేసినా సరే మన రైతులు అద్భుతాలు సృష్టించారు. కడెం ప్రాజెక్టు వరద గేట్ల సామర్థ్యం రెండున్నర, మూడు లక్షల క్యూసెక్కులే కానీ.. ఆరున్నర లక్షల క్యూసెక్కుల దాకా వరదను తట్టుకొని నిలబడింది. అదే మేడిగడ్డ చేతులెత్తేసి కుంగిపోయింది. ఇదే ప్రాజెక్టు తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉంటే ఇంత విధ్వంసం ఉండేది కాదన్న వాదనను ఎంతో మంది వినిపించారు. రెండు మూడు దశలు దాటి ఎత్తిపోతలు ఎంతమాత్రం అనువైనవి కావు. అయినా నమ్మించారు. కానీ ఏం జరిగింది. ఇప్పుడు మేడిగడ్డలో నీళ్లు లేవు. అన్నారం సుందిళ్లలోనూ లేవు. అయినా పంటలు ఇంకా రికార్డు స్థాయిలో పండాయని గుర్తు చేస్తున్నారు హస్తం నేతలు.కేసీఆర్ హయాంలో పదే పదే కాళేశ్వరం ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యమని చెప్పుకునే వారు. నిజానికి అన్ని ఎకరాలకు ఆ స్థాయిలో నీటిని ఎత్తిపోసి ఇవ్వాలంటే కరెంట్ బిల్లులకే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని కేసీఆర్ సహా అందరికీ తెలుసు.

# రసవత్తరంగా మహారాష్ట్ర రక్తసంబంధీకుల పోరు..




ముంబై:మహారాష్ట్ర ఎన్నికల్లో కుటుంబ సభ్యులు పరస్పరం ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా నిలిచారు. క్రమంగా శత్రువర్గాలుగా మారారు. వావి వరసలు, రక్తసంబంధాలు, గౌరవ మర్యాదలు రాజకీయాల్లో బలాదూర్. కుటుంబ సభ్యులు, అత్యంత సమీప బంధువులు ఒకరిపై ఒకరు పోటీపడుతూ కత్తులు దూస్తున్నారు. దూషణలు చేసుకుంటున్నారు. అనేక స్థానాల్లో తండ్రీ–కూతురు, భార్యా–భర్త, బాబాయ్–అబ్బాయ్ పరస్పరం వైరి వర్గాలుగా ఎన్నికల రణరంగంలో పరస్పరం ఛాలెంజులు విసు రుతూ బరిలో నిలిచారు. మరికొన్ని చోట్ల వీరు వేర్వేరు పార్టీల నుంచి వేర్వేరు స్థానాల్లో పోటీ చేస్తున్నారు. మొత్తంగా మహారాష్ట్ర ఎన్నికల్లో రక్తసంబంధికుల పోరు రసవత్తరంగా సాగనుంది.

బారామతిలో పవార్ పాలిటిక్స్..

ఎన్సీపీ అధినేత, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి బారామతిలో పోటీ చేస్తుండగా, ఆయనపై తన సోదరుడి కుమారుడు యుగేంద్ర పవార్ ఎన్సీపీ (శరద్ పవార్) తరపున తొలిసారిగా బరిలో నిలిచారు. ఇప్పటికే అజిత్ పవార్ బారామతిలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. బారామతిలో ఒకే కుటుంబానికి చెందిన అభ్యర్థులు ఇలా ముఖాముఖీ తలపడటం ఇది రెండోసారి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సైతం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలేపై– అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేసి ఓటమి చెందారు. ఇక పొరుగునే ఉన్న కర్జత్– జంఖేడ్‌లో అజిత్ పవార్ మరో మేనల్లుడు రోహిత్ పవార్ ఎన్సీపీ (ఎస్పీ) నుంచి బీజేపీకి చెందిన రామ్ షిండేను ఢీకొంటున్నారు.

థాక్రేల మధ్య పోరు..

ముంబైలో థాక్రే కజిన్‌లు వేర్వేరు సీట్లలో పోటీ చేస్తున్నారు. శివసేన (యూబీటీ) సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిత్య థాక్రే వర్లీ నుంచి తిరిగి పోటీ చేస్తున్నారు. ఆయన తల్లి తరపు బంధువు వరుణ్ సర్దేశాయి బాంద్రాలో రంగంలో ఉన్నారు. అలాగే ఆదిత్య కజిన్ అమిత్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ థాక్రే కుమారుడు అమిత్ థాక్రే ముంబైలోని మహిమ్ నుంచి పోటీ చేస్తున్నారు. కాగా గడ్చిరోలి జిల్లాలో అహేరి నియోజకవర్గంలో తండ్రిపై కుమార్తె పోటీ చేస్తోంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్) తరపున తండ్రి బాబా అత్రమ్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(శరద్ పవార్) తరపున కుమార్తె భాగ్యశ్రీ ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా నిలిచారు. మరోవైపు ఛత్రపతి శంభాజీనగర్‌లోని కన్నడ్ నియోజకవర్గంలో హర్షవర్ధన్ జాదవ్ తన మాజీ భార్య, మాజీ కేంద్రమంత్రి రావ్ సాహెబ్ దాన్వే కుమార్తె, శివసేన అభ్యర్థిని సంజనా జాదవ్ పోటీలో ఉన్నారు. అలాగే సంజనా జాదవ్ సోదరుడు సంతోష్ దాన్వే జాల్నాలోని భూకర్షన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి ధీరజ్ దేశముఖ్ కుమారులు అమిత్ దేశముఖ్, ధీరజ్ దేశ్ముఖ్ కాంగ్రెస్ అభ్యర్థులుగా లాతూర్, లాతూర్ రూరల్లో ఉన్నారు. అలాగే మరో మాజీ సీఎం, బీజేపీ ఎంపీ నారాయణ రాణే కుమారులు నితీష్ రాణే, నీలేష్ రాణేలు కుడల్, కన్కవలీలా నుంచి శివసేన, బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థులుగా ఎన్నికల రణరంగ క్షేత్రంలో వైరి వర్గాలుగా నిలిచారు.

బీజేపీలోనూ దాయాదుల పోరే..

మాజీ మంత్రి గణేష్ నాయక్ అయిరోలిలో బీజేపీ నుంచి, ఆయన కుమారుడు సందీప్ సింగ్ బేలాపూర్‌లో ఎన్సీపీ (ఎస్పీ) నుంచి పోటీ చేస్తున్నారు. మాజీ మంత్రి విజయ్ కుమా ర్ గేవిట్ నందూర్ బర్‌లో బీజేపీ తరపున, ఆయన కుమార్తె, మాజీ ఎంపీ హీనా గేవిట్ స్వతంత్ర అభ్యర్థిగా అక్కల్కువలో బరిలో నిలిచారు. ఎన్సీపీ మంత్రి చగ్గన్ భుజ్బల్ యెవలాలో పార్టీ తరపున, అతని మేనల్లుడు, మాజీ ఎంపీ సమీర్ భుజ్బాల్ నంద గావ్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఎన్సీపీ స్టేట్ చీఫ్ జయంత్ పాటిల్ ఇస్లాంపూర్, ఆయన మేనల్లుడు ప్రజాక్తో తాన్పురే రాహురి నుంచి పార్టీ టికెట్లతో పోటీ పడుతున్నారు. బీజేపీ ముంబై అధ్యక్షుడు ఆశిష్ షెలార్ బాంద్రా నుంచి అతని సోదరుడు వినోద్ షెలార్ మలాడ్ వెస్ట్ నుంచి, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో బీజేపీ నుంచి సంతుక్ రావు హంబార్డే పోటీలో ఉండగా, ఆయన సోదరుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే మోహన్‌రావు హంబార్డే కాంగ్రెస్ నుంచి నాందేడ్ సౌత్ అసెంబ్లీ స్థానంలో రంగంలో ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ వసంత్రారావు చవాన్ మరణంతో నాందేడ్ లోక్‌సభ ఉపఎన్నిక ఈ నెల 20న జరుగుతుంది. గత ఎన్నికల్లోనూ ఈ బంధువర్గాలు పరస్పరం కలహించుకొని కుటుంబ బాంధవ్యాలు, రక్తసంబంధాలు మరచి ఎన్నికల పోరులో, బహిరంగ సభల్లో ఒకరి ఇంటి గుట్టు ఒకరు బయట పడేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే తంతు..

ఇప్పుడు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ఆస్తులలో వాటాల కోసం అన్న జగన్, చెల్లి షర్మిలా ఇంటి గుట్టు పత్రికలకూ, ఎలక్ట్రానిక్ మీడియాకు అందిస్తున్నారు. అన్నా, చెల్లి మధ్య ఉండాల్సిన ప్రేమ, అనురాగం అంతరించింది. డబ్బు కోసం ఎక్కడెక్కడ వారి కుటుంబానికి ఎన్నెన్ని రకాల ఆస్తులు ఉన్నాయో వారంతట వారే బయట పెట్టుకుంటున్నారు. వీరిద్దరి మధ్య కన్నతల్లి విజయమ్మ తగువులు తీర్చలేక కుటుంబ పరువు బజారున పడేస్తున్నారు. హీన రాజకీయాల కోసం, తుచ్ఛమైన పదవుల కోసం ఒకరిపై ఒకరు రక్తసంబంధం మరచి ఇంటి పరువు బజారులో పెడుతున్నారు. కుటుంబ ఉమ్మడి పరువు గంగలో కలుస్తుంది.

# ఒక గంట సమయం ఇస్తేనే జగన్ వస్తారు

అమరావతి,వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ఉందని, రోజుకు ఒక గంట జగన్‌కు మాట్లాడేందుకు సమయం ఇస్తే ఆయనే సభకు వస్తారని, లేని పక్షంలో అతను రారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అసెంబ్లీ వద్ద మీడియాతో ఆయన చిట్ చాట్‌గా మాట్లాడారు. 2017లో ఆయన పాదయాత్రకు వెళ్ళే సమయంలో బాధ్యతలు బుగ్గనకు గానీ ఇంకెవరికైనా అప్పగించి వెళ్ళాలి.. కానీ జగన్ అలా చేయలేదు... ఎందుకంటే ఆయన మినహా మిగతావారెవరూ మాట్లాడటం అతనికి ఇష్టం ఉండదని అన్నారు. అందుకనే జగన్ అసెంబ్లీకు రావడంలేదని... ఎవరిని రానివ్వడం లేదని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మైక్ ఆయన ఒక్కడికే ఉండాలి... ఇంకెవరు మాట్లాడకూడదని ఆయన అనుకుంటారన్నారు. అందుకనే జగన్‌కు స్పీకర్ గంట సమయం మాట్లాడటానికి ఇస్తానంటే మంగళవారం అసెంబ్లీకు వస్తారన్నారు. జగన్‌ను చూసి చాలా రోజులు అవుతుంది.. కానీ ఆయన మాత్రం అసెంబ్లీకి రావడం లేదని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. దీనికి పరిష్కారం ఏంటంటే.. రోజుకు జగన్‌కు గంట మాట్లాడేందుకు సమయం ఇస్తే వస్తారన్నారు. ఇంకొ విషయం ఏంటంటే.. ఆయన ఏం మాట్లాడినా అడ్డం రాకూడదని.. ఇది జగన్ ఫిలాసఫీ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ ఎప్పుడు సమస్యల కోసం పోరాడలేదని.. ఆయన మైక్ కోసమే మమ్ములను పోరాడమని చెప్పేవారని ఎమ్మెల్యే కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. కాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. అసైన్డ్ భూములు పేదల నుండి దోచేయడానికి ఎంతో ప్రయత్నం చేశారని, అసైన్డ్ భూమలు రూ. 5, రూ. 10 లక్షలకు తీసుకొని రూ. 40 , 45 లక్షలకు అమ్ముకున్నారన్నారు. పేదలు ఇవ్వనని ఎదురుతిరిగితే వారి భూములను రెడ్ మార్కులో పెట్టేశారని ఆరోపించారు.మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. నిరుపయోగంగా ఉన్న భూమలును పేదలకు అసైన్డ్ చేసిందని, గత ప్రభుత్వం ఎన్నికలకు ఆరు నెలల ముందు నిషిద్ధ 22 ఏ నుండి 9 లక్షలకు పైచిలుకు తొలగించాలని చూసారన్నారు. 1977 చట్టానికి సవరణ చేసి ఇప్పుడు చట్టాన్ని తెచ్చారని, 20 ఏళ్లు పూర్తి అయిన అసైన్డ్ భూములకు 10 ఏళ్ళ ఇంటి స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించారన్నారు. ఈ విషయం ముందుగానే తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాబందులు అక్కడికి వెళ్లి వారివద్దనుండి లాక్కున్నారని ఆరోపించారు. వారు ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. దీనిలో 25 వేల రిజిస్ట్రేషన్లు జరిగితే దానిలో 8 వేల రిజిస్ట్రేషన్లు అక్రమంగా చేసినట్టు సమాచారమన్నారు. 9 లక్షలు పైచిలుకు ఎసైన్డు భూమల్లో 40 శాతం ఇలా అక్రమంగా జరిగినట్టు తెలుస్తోందన్నారు. ఎసైన్‌మెంట్ దారులను బెదిరించి లాక్కోవడంతో పాటు కొర్రీలు లేకుండా రిజిస్ట్రేషన్‌ల శాఖ నుండి ఆదేశాలు ఇప్పించుకున్నారని ఆరోపించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు పెట్టి అభ్యంతరాలపై చర్చిస్తున్నామన్నారు. దోచుకున్న భూముల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. తప్పుచేసిన అధికారులకు కూడా ఈ వ్యవహారంలో పనిష్మెంట్ ఉంటుందని మంత్రి అనగాని హెచ్చరించారు. ప్రశ్నోత్తర సమయం కొనసాగుతోంది.

# జూనియర్ విద్యార్థిని ర్యాగింగ్ చేసిన సీనియర్లు

గాంధీనగర్, గుజరాత్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సీనియర్ల ర్యాగింగ్‌కు ఓ వైద్య విద్యార్థి బలయ్యాడు. పటాన్‌లోని ధర్‌పూర్‌లో గల జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అనిల్ మథానియా అనే విద్యార్థి జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే, శనివారం రాత్రి ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో సీరియర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ర్యాగింగ్‌లో భాగంగా అనిల్‌ను సీనియర్లు దాదాపు మూడు గంటల పాటు నిలబెట్టారు. దీంతో అనిల్ ఒక్కసారిగా అపస్మారకస్థితిలోకి చేరుకుని కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు వెంటనే అతిన్ని ఆసుపత్రికి తరలించినా ఫలితం లేదు. చికిత్స పొందుతూ అనిల్ ప్రాణాలు కోల్పోయాడు. ఘటన అనంతరం సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ వల్లే అనిల్ మరణించాడంటూ అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థులపై మేనేజ్‌మెంట్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సదరు విద్యార్థులను హాస్టల్, కళాశాల నుంచి సస్పెండ్ చేసినట్లు మెడికల్ వైద్య కళాశాల అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై ఈ చర్యలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అంబులెన్స్‌కు దారినివ్వని వ్యక్తికి రూ.2.5లక్షల జరిమానా

న్యూఢిల్లీ, రోడ్డుపై సైరన్ మోగిస్తూ అంబులెన్స్ వెళ్తుందంటే ఎవరో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని అర్థం. అందుకే అంబులెన్స్ సౌండ్ వినిపించగానే ఎంతటివారైనా సరే వెంటనే తమ వాహనాలను సైడ్‌కు తీసుకుంటారు. సినీ సెలబ్రిటీలైనా, రాజకీయ నేతలైనా.. చివరికి ప్రధాని, రాష్ట్రపతి అయినా సరే అంబులెన్స్ వెళ్లేందుకు దారి ఇస్తారు. అయితే, కొందరు ఆకతాయిలు ఇవేవీ పట్టించుకోరు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోగా.. అడ్డుగా వెళ్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు పోలీసులు షాక్ ఇచ్చారు. కారు నడిపిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా.. భారీ జరిమానా కూడా విధించారు. ఈ ఘటన కేరళలో నవంబర్ 7న చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తిని చలకుడిలోని పొన్నాని నుంచి త్రిస్సూర్ మెడికల్ కాలేజీకి అంబులెన్స్‌లో తీసుకెళ్తున్నారు. రోడ్డుపై అంబులెన్స్ వెళ్తుంటే అన్ని వాహనాలూ సైడ్‌కు వెళ్లాయి. అయితే, ఓ కారు మాత్రం అంబులెన్స్ ఎంతగా హారన్ కొడుతున్నా, కుయ్ కుయ్ అంటూ సౌండ్ చేస్తున్నా అవేవీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దాదాపు రెండు కిలోమీటర్ల వరకూ అంబులెన్స్ ఆ కారు వెనకాలే వెళ్లాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో కేరళ పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు చర్యలకు ఉపక్రమించారు. వీడియో ఆధారంగా ఆ కారు ఎవరిదో గుర్తించారు. నేరుగా ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి.. అంబులెన్స్‌కు దారి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో అతడు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు వ్యక్తికి షాక్ ఇచ్చారు.

# పాకిస్తాన్‌లో తీవ్ర గాలి కాలుష్యం..

పంజాబ్ ప్రావిన్స్, గాలి కాలుష్యం ఢిల్లీ-ఎన్‌సిఆర్, ఉత్తర భారతదేశంలోనే కాకుండా.. పాకిస్తాన్‌లో కూడా బీభత్సం సృష్టిస్తోంది. ఈ క్రమంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని రెండు నగరాలు లాహెూర్, ముల్తాన్‌లలో పూర్తి లాక్‌డౌన్ విధించారు. తీవ్ర గాలి కాలుష్యం కారణంగా దారుణమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ముల్తాన్ నగరంలో AQI 2000 దాటింది. లాహెూర్‌లో AQI 1100 కంటే ఎక్కువగానే కొనసాగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో పంజాబ్ ప్రభుత్వం లాహెూర్, ముల్తాన్‌లలో పూర్తి లాక్‌డౌన్ విధించిందని పాక్ మీడియా నివేదికలు చెబుతున్నాయి. %ూా౯% న్యూస్ రిపోర్టు ప్రకారం.. లాహెూర్ ప్రపంచంలోని రెండవ అత్యంత కాలుష్య నగరంగా ప్రకటించారు. పంజాబ్ సీనియర్ ప్రావిన్షియల్ మంత్రి మరియం ఔరంగజేబ్ మాట్లాడుతూ.. పొగమంచు, కాలుష్యం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాల గురించి వివరించారు. దీనివల్ల ప్రజారోగ్య సంక్షోభం ఏర్పడిందని.. ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ఇప్పటి పరిస్థితులను కోవిడ్ సమయంలో అనుభవించిన ప్రమాదాలతో పోల్చాడు. మరోవైపు.. పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా.. పంజాబ్ ప్రభుత్వం నవంబర్ 24 వరకు హయ్యర్ సెకండరీ స్థాయి వరకు పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే.. పంజాబ్ ప్రావిన్స్‌లో కేవలం ఒక వారంలోనే 600,000 మందికి పైగా ప్రజలు కాలుష్య సంబంధిత వ్యాధుల బారిన పడ్డారు. గత వారంలో 65,000 మందికి పైగా ప్రజలు ఆసుపత్రి పాలయ్యారు. ఈ దృష్ట్యా, ప్రాంతీయ ప్రభుత్వం పారామెడికల్ సిబ్బంది సెలవులను రద్దు చేసింది. %ూాణ% సమయాన్ని రాత్రి 8 గంటల వరకు పొడిగించింది.

# బిజేపీ నేత నవనీత్ కౌర్‌పై అల్లరి మూకల దాడి

ఖల్లార్, బిజేపీ నాయకురాలు, మహారాష్ట్ర అమరావతి మాజీ ఎంపీ నవనీత్ కౌర్ రాణా.. ఎన్నికల ర్యాలీ కార్యక్రమంలో అల్లరి మూకలు దాడి చేశాయి. శనివారం సాయంత్రం అమరావతిలో జరిగిన ఈ ఘటనలో కొందరు యువకులు కుర్చీలు విసిరారు. ఆమె అనుచరులపై దాడి చేశారు. దీంతో మాజీ ఎంపీ నవనీత్ రాణా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజేపీ నాయకురాలు నవనీత్ రాణా అమరావతిలోని ఖల్లార్ గ్రామంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. అక్కడ దర్యాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజేపీ అభ్యర్థి రమేష్ బుందిలే కు మద్దతుగా ఆమె ప్రచారంలో పాల్గొన్నారు. ఫిర్యాదు చేసిన తరువాత మాజీ ఎంపీ నవనీత్ రాణా మీడియాతో మాట్లాడారు. “పోలీసులు త్వరగా చర్యలు చేపట్టాలి.. దోషులను 48 గంటల్లోగా అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నా.. లేకపోతే మా కార్యకర్తలు కూడా దాడి చేసిన వారిపై తగిన రీతిలో సమాధానం చెబుతారు. ఎవరినీ అరెస్టు చేయకపోతే అమరావతిలోని మొత్తం హిందూ సమాజం ఇక్కడ ఏకమవుతుంది.” అని హెచ్చరించారు. దాడి ఘటన గురించి నవనీత్ రాణా మీడియాకు వివరించారు. “మేము శాంతియుతంగా ఖల్లార్ గ్రామంలో ప్రచారం చేసుకుంటున్నాం. ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఒక వేదిక ఏర్పాటు చేశారు. నేను వేదికపైకి వెళుతుండగా.. కొందరు మతపరమైన నినాదాలు చేశారు. నా గురించి అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. బిజేపీ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. కార్యక్రమంలో ఇలాంటి నినాదాలు ఇవ్వకూడదని వారించారు. కానీ ఆ అల్లరి మూకలు ఇంకా రెచ్చినపోయారు. నేను కూడా వేదిక పై నుంచి అందరినీ శాంతియుతంగా కూర్చోవాలని కోరాను. ఇదంతా సాయంత్రం 5 గంటల సమయంలో జరిగింది. మా పార్టీ కార్యకర్తలపై ఆ అల్లరి మూకలు దాడి చేశారు. కుర్చీలు విసిరారు. మరి కొందరు కుర్చీలు విరగ్గొట్టారు. దీని వల్ల అక్కడున్న దివ్యాలంగులు చాలా ఇబ్బంది పడ్డారు. ఇదంతా ఉద్ధవ్ ఠాక్రే అనుచరులే చేశారని నాకు తెలిసింది. ఈ తాలుకా ప్రెసిడెంట్.. ఉద్ధవే ఠాక్రేకి అభిమాని. ఆయన ఇదే గ్రామంలో నివసిస్తున్నాడు. ఆయన అనుచరులే ఇదంతా చేశారు. వారు ఒకటి చేస్తే.. మేము రెండు చేస్తాం. వారి భాషలోనే సమాధానం చెబుతాం. అప్పుడే వారికి అర్థమవుతుంది. బిజేపీ ప్రచార కార్యక్రమంలో హింస చెలరేగడంపై స్థానిక పోలీస్ అధికారిక కిరణ్ వంఖాడే స్పందించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. “ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. దీంతో ఇరు వర్గాలు హింసకు పాల్పడ్డాయి. కానీ అక్కడ పోలీసుల భద్రత ఉండడంతో త్వరగా పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. నవనీత్ రాణా ఫిర్యాదు నమోదు చేశారు. ఎన్నికల దృష్ట్యా ఖల్లార్ గ్రామంలో హింసాత్మక ఘటనలు జరగకుండా ఒక పోలీస్ చెక్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగింది. దాడి ఘటనలో విచారణ చేస్తున్నాం. మొత్తం 45 మందిపై ఫిర్యాదు నమోదు చేశారు. వీరిలో 5 మందిని గుర్తించి అరెస్టు చేశాం. ప్రజలు ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎటువంటి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు.” అని అమరావతి రూరల్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ వాంఖడే అన్నారు.

# బోరు కొడుతోందా ?

న్యూఢిల్లీ,ఎన్డీయే సారథిగా పదేళ్లుగా కేంద్రంలో ప్రధానిగా అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ విపక్షల మీద చేసే విమర్శలు ఫుల్ రొటీన్ గా ఉంటున్నాయా అన్న చర్చ సాగుతోంది. అవి బాగా అరిగి పోయిన డైలాగులుగా మారిపోయాయా అన్న మాట కూడా వినిపిస్తోంది. అదే టైం లో మోడీ చేస్తున్న ఈ విమర్శలలో పంచులు పెద్దగా పేలడం లేదా అన్నది కూడా అంతా అంటున్న మాటగా ఉంది. ఎన్నికలు వస్తే చాలు విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ప్రచారానికి వచ్చే మోడీ అక్కడ వారి అవినీతిని ఎండగడుతున్నారు. సరే ఆయన ప్రత్యర్ధులను విమర్శించడాన్ని ఎవరూ తప్పుపట్టారు. కానీ ఆయన ధాటీగా చేస్తున్న ఆ విమర్శలు ఆ తరువాత మాత్రం ఎటూ కాకుండా పోతున్నాయి. అంటే వాటికి కొనసాగింపు అసలు ఉండడం లేదు అని అంటున్నారు. అదెలా అంటే దేశానికి పెద్దగా ప్రధాని స్థానంలో ఉన్న నాయకుడు చేసే తీవ్రమైన ఆరోపణల మీద దేశమంతా ఆసక్తిగా చూస్తుంది. వాటి మీద చర్యలు ఉంటాయేమో అని కూడా ఆలోచిస్తుంది. ఒక ప్రధాని తన వద్ద ఆధారాలు పూర్తిగా ఉండబట్టే ఈ తరహా ఆరోపణలు చేస్తారు అని కూడా భావిస్తుంది. అయితే నరేంద్ర మోడీ మాత్రం తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు, ఆ మీదట వాటి ఊసు అయితే కనిపించడం లేదు అని అంటున్నారు. దానికి ఉదాహరణలు కూడా ఎన్నో చెబుతూంటారు. 2019 ఎన్నికల వేళ ఏలూరు బీజేపీ సభలో ప్రధాని మాట్లాడుతూ ఆనాటి టీడీపీ ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబుకు ఏటీఎం గా మారింది అని అతి పెద్ద ఆరోపణ చేశారు. దాని మీద చర్చ చాలా పెద్ద ఎత్తున సాగింది కూడా. తీరా చూస్తే ఏపీలో చంద్రబాబు ఓటమి పాలు అయ్యారు. కేంద్రంలో బీజేపీ గెలిచింది. కానీ ప్రధాని చంద్రబాబు మీద చేసిన ఆరోపణల మీద విచారణ ఏమైనా జరిగిందా అంటే లేదు, తీరా 2024 ఎన్నికలకు వచ్చేసరికి ఏపీలో టీడీపీ కూటమితో కలసి బీజేపీ పోటీ చేసింది. ఇది ఒక ముచ్చట అయితే 2024 ఎన్నికల వేళ ఏపీలో అధికారంలో ఉన్న జగన్ మీద కూడా ప్రధాని హెూదాలో నరేంద్ర మోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. అవినీతి ఆరోపణలు కూడా చేశారు. ఇపుడు అయిదు నెలల పాలన కేంద్రం పూర్తి చేసుకుంది.

# జనాభా పెరుగుదలతో వనరుల కొరత !



న్యూఢిల్లీ,జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా. రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడానికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

# జైలుకు వెళ్లే... బీఆర్ఎస్ లీడర్ ఎవరు?



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ దూకుడు పెంచిందా? ప్రస్తుతం తెలంగాణలోని హై ఓల్టేజ్ రాజకీయ పరిస్థితులు చూస్తే అట్లానే అనిపిస్తుంది. అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణలతో హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తరువాత కాస్త స్లో మోషన్‌లో పడిపోయిందని అందరు అనుకున్నారు, కానీ మెల్లిమెల్లిగా ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీ వ్యూహంతోనే ముందుకు సాగారని ఇప్పుడు అర్థమవుతోంది. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంతో పాటు పార్టీ కేడర్ కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ఏం చేస్తా రో చేసుకోండి.. భయపడేది లేదంటూ ప్రభుత్వ ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొట్టిపారేస్తున్నప్పటికి బీఆర్ఎస్ నేతల్లో మాత్రం తీవ్రమైన ఆందోళన వ్యక్తమవుతోంది.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల లెక్క తేల్చే పనిలో పడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య స్కామ్‌లు, కేసులు అంటూ ఎత్తుకు పైఎత్తు రాజకీయాలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్‌ను కార్నర్ చేసేందుకు ఇటు కాంగ్రెస్ పార్టీ... అటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు గులాబీ పార్టీ, మీరు తప్పులు చేశారంటే..మీరు స్కామ్‌లు చేస్తున్నారంటూ ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసు కుంటూ..చలి కాలంలో హీట్ పెంచుతున్నాయి. బీఆర్ఎస్ సర్కార్ హయాంలోని కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి విచారణతో పాటు ధరణి పోర్టల్, విద్యుత్ కొనుగోలులో గోల్‌మాల్ వ్యవహారాలు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, మరోవైపు హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన ఫార్ములా కారు రేసులోనూ భారీ ఎత్తు న అక్రమాలు జరిగాయని విమర్శలు వచ్చాయి. ఈ కేసుల్లో విచారణ ఫైనల్ స్టేజికి వచ్చింది. ఈ అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుతో పాటు మరికొందరి అధికారుల ప్రమే యం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో వారిపై క్రిమినల్ కేసులు పక్కాగా నమోదయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే గత ప్రభుత్వ పెద్దల అరెస్టులు కాంట్రాక్టు సంస్థలకు చిక్కులు తప్పేలా లేవు. ఈ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లలో ఎవరో ఒకరు ముందుగా అరెస్టు అయ్యే అవ కాశం ఉందన్న చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.

ముందుగా అరెస్టు చేసేదెవరిని?

గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ అన్న మాటలు తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ 2023 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో తొలిసారిగా ఫార్ములా ఈ-రేసింగ్ నిర్వహించారు. అయితే ప్రమోటర్‌గా బాధ్యత తీసుకున్న ఒక కంపెనీ డబ్బులు చెల్లించడానికి వెనుకాడటంతో హెచ్ఎండీఏ తన ఖజానా నుంచి రూ. 55 కోట్లను ఎలాంటి అనుమతులూ లేకుండా, చట్టవిరుద్ధంగా చెల్లించారని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తున్నది. అయితే, ఈ-రేసింగ్ నిర్వహించే వేదికల జాబితాలో హైదరాబాద్ పేరు లేకపోతే దాని గురించి ప్రాసెస్ చేయమని అధికారి అర వింద్ కుమార్‌కు మౌఖికంగా ఆదేశాలు ఇచ్చా నని ఆ యనే ఫైల్ పంపితే నేను సంతకం పెట్టా నని, ఇందులో తన తప్పేమీ లేదు. మంత్రిగా అది నా బాధ్యత, హెచ్ఎండీఏ స్వతంత్ర ప్రతిపత్తి గల బో ర్డు హెచ్ఎండీఏ నిధుల వినియోగానికి కేబినెట్, ఆర్థిక శాఖ అనుమతి అవసరం లేదు” అంటూ ప్రెస్ మీట్లు పెట్టీ మరీ చెప్పుతుండటం తో, తన అరెస్ట్ ఖాయమనే ఆలోచనలో కేటీఆర్ ఉన్నట్లు అతను చేస్తున్న హడావుడీ తెలియజేస్తోంది.

గవర్నర్ అనుమతి ఎందుకు?

ఐతే ఇప్పటి వరకు కేటీఆర్ అరెస్ట్ అనుమతి కోసం మాత్రమే గవర్నర్ దగ్గర ఫైల్ పెండింగ్‌లో ఉందన్న విషయం అందరికి తెలిసిందే. మరో వైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డిపై ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిది సృజన్ రెడ్డికి చెందిన శోధా కంపెనీకి రూ. 1,137 కోట్ల విలువైన అమృత్ స్కీమ్ టెండర్లను కట్టబెట్టారని, వాటి ద్వారా పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. అయితే, ఈ రేసింగ్‌లో అవకతవకలు జరిగాయని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతున్నపుడు విచారణ కోసం గవర్నర్ అను మతి ఎందుకంటే..? అవినీతి నిరోధక శాఖ చట్టం లోని సెక్షన్ 17-ఎ ప్రకారం.. ఎవరైనా పబ్లిక్ సర్వెంట్ తన విధి నిర్వహణలో భాగంగా అవినీతికి పాల్పడినట్లుగా, అధికారం దుర్వినియోగం చేసినట్లుగా ఆరోపణలు వచ్చినా, ఏ పోలీసు అధికారి కూడా అధీకృత వ్యక్తుల లేదా వ్యవస్థల అనుమతి లేకుండా విచారించడానికి వీలు లేదు. ఆ నిబంధనల ప్రకారం చూస్తే, ప్రస్తుత లేదా మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది.

అనుమతి లేకుండా అరెస్టు చేయలేమా?

గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా (పబ్లిక్ సర్వెంట్) ఉన్నప్పుడు విధి నిర్వహణలో అవతకవలకు పాల్పడినట్లు, పబ్లిక్ సర్వెంట్ అనే ప్రాతిపదికన తెలంగాణ సర్కార్ గవర్నర్ అనుమతిని కోరుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో ఐపిసి సెక్షన్ 21 వర్తించదు. ముఖ్యంగా విధి నిర్వహణలో భాగంగా లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాం డెడ్‌గా పట్టుబడినా లేదా లంచం తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో పోలీసులు పట్టుకున్నపుడు ఈ సెక్షన్ ఎంత మాత్రం వర్తించదు. అధికార దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడిన కేసుల్లో తప్ప, ఇతర ఏ కేసుల్లోనైనా ఎమ్మెల్యే, ఎంపీలు, సీఎం, పీఎంలను కూడా ముందస్తు అనుమతి లేకుండా విచారించవచ్చు. కేవలం రాష్ట్రపతికి, గవర్నర్‌కు మాత్రమే దీన్నుంచి మినహాయింపు ఉంది. ఇతర కేసుల్లో కేసు నమోదు చేసి ఆ ఎమ్మెల్యేను నిరభ్యంతరంగా పోలీసులు అదుపులోకి తీసుకోవచ్చు. ఒకవేళ ఆ సమయం లో అసెంబ్లీ సమావేశాలు నడుస్తుంటే మాత్రం స్పీకర్ అనుమతితో ఆయనను అదుపులోకి తీసుకోవాల్సి ఉంటుంది.

## ఆక్రమణలను కూల్చిన హైడ్రా

హైదరాబాద్, రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం మరిన్ని కూల్చివేతలను మొదలుపెట్టాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్‌లో ఉన్న నిర్మాణాన్ని నేలమట్టం చేశాయి. భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు అమీన్‌పూర్ పరిధిలోని పలు నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సమీపంలో పెద్ద

# డీఎస్సీ నిరుద్యోగులకు మరింత ఎదురుచూపు

విజయవాడ, ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు మరింత ఎదురుచూపు తప్పేలా లేదు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో తో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ నుంచే వర్గీకరణ తీర్పు అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ÷ల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభిం చాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. వీలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని మంత్రి లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వడం అన్నది హక్కు అన్నారు. దీనిని ఇప్పుడు ఏవేవో కారణాలు చూపి ఆపడం సరికాదన్నారు. గత జగన్ ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను అంగీకరించ బోమని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఖాళీలను గుర్తించి అన్నీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న ఏకపక్ష ధోరణిని విడనాడాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాల కాల పరిమితి పెంపును ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, గ్రంథాలయ శాఖ ఉద్యోగులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు.

# పేదలకు చేరడం లేదు..

న్యూఢిల్లీ,ప్రభుత్వం పంపుతున్న ఆహార ధాన్యాల్లో మూడో వంతు పేదలకు చేరడం లేదు. భారత ఆహార సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేస్తున్న 28 శాతం ధాన్యాలు అనుకున్న లబ్ధిదారులకు చేరడం లేదని ఎకనామిక్ థింక్ ట్యాంక్ విడుదల చేసిన రిపోర్ట్‌లో వెల్లడైంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. 69,000 కోట్లకు పైగా ఆర్థిక నష్టం వాటిల్లుతుందని అంచనా. అలాగే.. ఈ వ్యవస్థను తక్షణమే మెరుగుపరచాలనే డిమాండ్ కూడా ఉంది. ఆగస్టు 2022 నుంచి జూలై 2023 వరకు గృహ వినియోగ వ్యయ సర్వే , ఎఫ్‌సీఐ నుంచి నెలవారీ ఆఫ్‌టేక్ డేటా విశ్లేషించారు. ఈ డేటా ప్రకారం.. 20 మిలియన్ టన్నుల బియ్యం, గోధుమలు లబ్ధిదారులకు చేరుకోలేకపోయాయని అంచనా. ఇది వార్షిక నష్టమని ఐసీఆర్ఐఈఆర్ ఇన్ఫోసిస్ ఛైర్ ప్రొఫెసర్ అశోక్ గులాటీ తెలిపారు. ఇది ఎక్కడికి వెళుతోంది? అనే ప్రశ్న అందరిలో ఉత్పన్నమవుతోంది. ఈ ధాన్యం బహిరంగా మర్కెట్‌కు వెళ్తోంది.

ప్రభుత్వ ఖజానాపై రూ. 69 వేల కోట్ల భారం

20 మిలియన్ టన్నుల బియ్యం, గోధుమలు లబ్ధిదారులకు చేరకపోవడం పెద్ద ఆర్థిక భారమని ఈ నివేదిక పేర్కొంది. ఆ ఏడాది గోధుమలు, బియ్యం ఆర్థిక వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఖజానాపై రూ. 69,108 కోట్ల భారం పడుతుంది. ఈ సంఖ్య 2011-12లో నమోదైన 46% కంటే గణనీయమైన మెరుగుదలను సూచిస్తున్నప్పటికీ.. ఉచిత/సబ్సిడీ ధాన్యాలలో ఎక్కువ భాగం ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరడం లేదని ఇది ఇప్పటికీ సూచిస్తుంది. ప్రభుత్వం నియమించిన ప్యానెల్ 2015 నివేదికను ఇది ప్రస్తావించిందని, దానిని పక్కనబెట్టారని లేఖ పేర్కొంది.

పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) యంత్రాల ప్రవేశం..

2016లో సరసమైన ధరల దుకాణాల్లో (రేషన్ దుకాణాలు) పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) యంత్రాలను ప్రవేశపెట్టడం వల్ల కొంత అంతరాన్ని తగ్గించగలిగామని, అయితే దోపిడీలు ఇప్పటికీ గణనీయంగానే ఉన్నాయని పేర్కొంది. పీడీఎస్ లీకేజీలో ఈశాన్య రాష్ట్రాల్లో అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ మొదటి మూడు స్థానాల్లో ఉండగా, గుజరాత్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాలలో అధిక అధిక దోపిడీకి డిజిటలైజేషన్ లేకపోవడం ప్రధాన కారణాలలో ఒకటిగా పరిగణించబడింది. బీహార్, పశ్చిమ బెంగాల్ గత దశాబ్దంలో గణనీయమైన తగ్గింపును సాధించాయని పేపర్ పేర్కొంది. బీహార్‌లో 2011-12లో 68.7% నుంచి 2022-23లో 19.2%కి తగ్గింది. పశ్చిమ బెంగాల్‌లో 69.4% నుంచి 9%కి తగ్గింది.

ఏ రాష్ట్రంలో ఎంత దోపిడీ?

తాజా నివేదిక ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లో పీడీఎస్ 33%గా అంచనా వేయబడింది. పక్కదారి పట్టిన మొత్తం ధాన్యాల పరిమాణంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్రలలో సైఫనింగ్ రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఇందులో ధాన్యాన్ని మళ్లీ బహిరంగ మార్కెట్‌కు పంపుతున్నారు. పీడీఎస్ కోసం లబ్ధిదారుల రేషన్ కార్డులను ఆధార్‌తో లింక్ చేయడం వల్ల పంపిణీ ప్రభావం పెరిగిందని, అయితే పీడీఎస్‌లో దోపిడీ ఇప్పటికీ ఆందోళన కలిగించే విషయం అని తెలిపింది.

డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ ఉన్నప్పటికీ ..

డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్స్ అమలులో ఉన్నప్పటికీ, లీకేజీలు కొనసాగుతున్నాయి. పీడీఎస్ అవినీతిని పరిష్కరించడానికి మెరుగైన పర్యవేక్షణ మాత్రమే కాకుండా నిర్మాణాత్మక సంస్కరణలు కూడా అవసరం. ఈ వ్యవస్థలో ప్రధాన సంస్కరణలు తీసురావడం చాలా ముఖ్యం. ఆహార స్టాంప్ లేదా వోచర్ సిస్టమ్, ప్రత్యక్ష నగదు బదిలీలలో మార్పులను అన్వేషించడం అవసరం. ఎందుకంటే ఇది పారదర్శకతను పెంచుతుంది. అసమర్థతలను తగ్గిస్తుంది.

# మారనున్న వరంగల్ రూపురేఖలు



హైదరాబాద్ : వరంగల్ మాస్టర్‌ప్లాన్ 2041కి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మాస్టర్ ప్లాన్‌ను ఆమోదిస్తూ జీవో 202 జారీ చేసింది. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై 2018లో వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) అభ్యంతరాలు స్వీకరించింది. ఈ భూ వినియోగ జోన్లు, ఇతర నియంత్రణపై సోమవారం గెజిట్ విడుదల చేయనున్నారు.

మారనున్న వరంగల్ రూపురేఖలు..

ఇప్పటి వరకు వరంగల్ మహానగరానికి మాస్టర్ ప్లాన్ లేదు. గత రెండు, మూడేళ్లుగా కేవలం మెమో ఆధారంగా లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులను గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ జారీ చేస్తోంది. వరంగల్ నగరంలో పెద్ద ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చేందుకు అధికాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మాస్టర్‌ప్లాన్ ఆమోదానికి రంగం సిద్ధం చేసింది. 2041 వరంగల్ మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నారు. త్రినగరాలుగా పేరున్న కాజీపేట, హనుమకొండ, వరంగల్‌తో పాటుగా చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలు మాస్టర్ ప్లాన్ పరిదిలోకి వస్తాయి. మొత్తం 1805 చదరపు కిలో మీటర్ల మేర పరిధిని విస్తరించారు.జనగామ జిల్లాలోని కొన్ని మండలాలు ఈ వరంగల్ మాస్టర్ ప్లాన్‌లో కలుస్తాయి. ఇందులోనూ 13 భూ వినియోగ జోన్లు ఉండనున్నాయి. మూడు నగరాల్లో భవన నిర్మాణాలకు అడ్డంకులు తప్పనున్నాయి. దాంతో పాటుగా నగరం చుట్టూ రీజనల్, ఔటరు, ఇన్నర్, కనెక్టెడ్ రోడ్ల నిర్మాణం జరుగుతుంది. చెరువులు, నాలాల పునరుద్ధరణ వేగవంతం చేస్తారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాడుతుంది. దీంతో వరంగల్ నగరంతో పాటుగా చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలకు మహర్దశ పట్టనుంది. గణనీయమైన అభివృద్ధి చోటు చేసుకుంటుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయి.

# మెట్రో రెండో దశపై నీలినీడలు!

హైదరాబాద్,ఆసియాలోనే అతి రెండో పెద్ద పీపీపీ ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పట్టాలెక్కడం ఇప్పట్లో సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. మొదటిదశ నష్టాల్లో నడుస్తున్నందున రెండో దశలో భాగస్వామ్యానికి ప్రైవేటు కంపెనీలు ముందుకురావడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన విస్తరణ ప్రణాళికలు, సర్వేలను పక్కనపెట్టిన కాంగ్రెస్ సర్కారు రెండోదశకు కొత్తగా ప్రతిపాదనలు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి హడావుడిగా శంకుస్థాపన కూడా చేశారు. కానీ ఆ తంతు అంతటితోనే ఆగిపోయింది. ఇక ముందుకు కదలడం కూడా అసాధ్యమని తెలుస్తున్నది. సైఫాబాద్‌లోని ఏజీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆడిట్ వీక్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎన్వీఎస్ రెడ్డి మెట్రోపై చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

రెండో దశకు రెడ్ సిగ్నల్

ప్రస్తుతం మూడు మార్గాల్లో 69 కిలోమీటర్ల మేర విస్తరించిన హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును ఎల్అండ్‌టీ కంపెనీ పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టింది. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.14వేల కోట్ల పైచిలుకు అంచనా వ్యయం ఉండగా ఇందులో కేంద్రం వాటా పదిశాతం. ఇందులోనూ రూ.254 కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. 2017 నుంచి దశలవారీగా అందుబాటులోకి వచ్చిన మెట్రో మొదటి దశను నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీనే నిర్వహిస్తున్నది. ఈ ప్రాజెక్టు ఏటా రూ.1300 కోట్ల చొప్పున ఇప్పటివరకు రూ.6వేల కోట్లకు పైగా నష్టాలకు చేరుకుందని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశను పీపీపీ విధానంలో చేపట్టేందుకు ఏ ఒక్క ప్రైవేటు సంస్థ కూడా ముందుకు రావడం లేదన్నారు.

ప్రణాళికల 'మార్పు' సర్కారు

మెట్రో మొదటి దశలో భాగమైన ఎంజీబీఎస్-ఫలక్‌నుమా 5.5 కిలోమీటర్ల మేర చేపట్టాల్సి ఉంది. ఆ రూట్‌ను మరో 2 కిలో మీటర్ల పొడవు పెంచి చాంద్రాయణగుట్ట వరకు రైలు నడుపుతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కానీ ఇది అయ్యే పని కాదని మా వల్ల కాదు మొర్రో అంటూ ఎల్అండ్‌టీ చేతులెత్తేసింది. ప్రభుత్వం ముందుకొస్తే పనులు చేస్తామని స్పష్టంచేసింది..

కేంద్రం ఇచ్చినా కష్టమే

కేసీఆర్ ప్రభుత్వం రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు ఎయిర్‌పోర్ట్ మెట్రో ప్రాజెక్టును చేపట్టింది. 31 కిలోమీటర్ల మేర ప్రాజెక్టుకు రూ.6,250 కోట్ల అంచనా వ్యయంతో డీపీఆర్ తయారు చేసి, టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి



చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని రద్దు చేసింది. 76 కిలోమీటర్లతో వివిధ మార్గాల్లో రెండో దశ మెట్రోకు రూ.24,269 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేసింది. ఈ మేరకు లోక్‌సభ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. రాష్ట్ర ప్రభుత్వం నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు కూడా ఇచ్చి, 18 శాతం ఆర్థిక సాయం చేయాలని కోరింది. ఇప్పటివరకు కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఒకవేళ కేంద్రం సానుకూలంగా స్పందించినా వచ్చేది రూ.4వేల కోట్ల పైచిలుకు మాత్రమే. మిగిలిన రూ.20వేల కోట్లు ఎక్కడి నుంచి సమీకరించాలనేది సవాల్‌గా మారింది. ఆర్థిక సంస్థల నుంచి రుణాన్ని తీసుకోవాలన్నా అది 48 శాతం వరకు మాత్రమే పరిమితమవుతుందని ఓ అధికారి తెలిపారు. ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల చిక్కుముళ్లను అధిగమించి రుణాలు తీసుకున్నా రూ.9600 కోట్ల వరకు సమకూరుతుంది. రేవంత్ సర్కారు నిధులు సమీకరణలో మొదటి అడుగు కూడా వేయలేదు. ఒకవేళ ఈ సవాళ్లను అధిగమించినా రూ.11వేల కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది.

మెట్రో రెండో దశ సవాలే

మెట్రో మొదటి దశ పనులు చేపట్టిన ఎల్ అండ్ టీకి భారీగా నష్టం వాటిల్లింది. రెండో దశ పనులు చేపట్టేందుకు ప్రైవేటు సంస్థ లు ముందుకు రావడంలేదు. రెండో దశలో 76 కిలోమీటర్ల మేర నిర్మాణం చేపడుతున్నాం. మిగితా రాష్ట్రాల్లో ప్రభుత్వాలే మెట్రోను నిర్వహిస్తున్నాయి. . ఫేజ్-2 మెట్రో కోసం రూ. 24,269 అంచనా వ్యయంతో నిర్మాణం చేయబోతున్నాం. కేంద్ర ప్రభుత్వ అనుమతులు రాగానే రెండో దశ పనులను ప్రారంభిస్తాం..-ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ

# శాంతిభద్రతలపై ఏపీ శాసన మండలిలో చర్చ

అమరావతి,:రాష్ట్రంలో శాంతిభద్రతలపై శాసన మండలిలో చర్చ జరిగింది. ఒకానొక దశలో ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది. ఈలోగా హోంమంత్రి అనిత ఇచ్చిన సమాధానం తో సంతృప్తి చెందిమండలి సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయంలో శాంతి భద్రతలపై చిన్నపాటి చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత వివరాలను సభ ముందు ఉంచారు. దీనిపై వైసీపీ సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. ముచ్చుమర్రి కేసు, అత్తా కోడలు రేప్ కేసు వంటి అంశాలు మండలిని కుదిపేశాయి. దిశ యాప్, చట్టం గురించి వైసీపీ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలపై హోంమంత్రి అనిత తనదైన శైలిలో రిప్లై ఇచ్చారు. 2014-19 మధ్యకాలంలో 83 వేల కేసులు నమోదు కాగా, 2019-24 మధ్య కాలంలో లక్షా 508 కేసులు నమోదు అయినట్టు హోంమంత్రి అనిత తెలిపారు. దాదాపు 20.8 శాతం కేసులు వైసీపీ హయాంలో పెరిగాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైమ్ రేటు క్రమంగా తగ్గుతోందన్నారు. మహిళ భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గతంలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు మూడు మాత్రమే ఉండేవని, ఇప్పుడు జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ప్రతీది రాజకీయ విమర్శలు చేయడం తగదని వైసీపీ సభ్యులకు హితవు పలికారు హోంమంత్రి అనిత. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన నుంచి ఇప్పటివరకు జరిగిన ఘటనలకు సంబంధించి 24 గంటల నుంచి 48 గంటల లోపు దాదాపుగా నిందితులను అరెస్ట్ చేశామన్నారు. వారందర్నీ రిమాండ్‌కు తరలించామన్నారు. ముచ్చుమర్రి విషయంలో ఆమె ఐడెంటిఫికేషన్ కాలేదన్నారు. ఐదునెలల్లో పోలీసుల వద్ద సదుపాయాలు లేకపోయినా, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. గడిచిన ఐదేళ్లు పోలీసులు ఎక్కడున్నారని ప్రశ్నించారు హోంమంత్రి. దిశ చట్టం, యాప్ గురించి మాట్లాడుతున్నారని, అసలు దిశ చట్టం ఉందా? చట్టబద్దత ఉందా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు వేశారు మంత్రి. వైసీపీ హయాంలో పోలీసులకు ఓ రేపిస్టు ఛాలెంజ్ విసిరిన విషయం గుర్తు లేదా అంటూ ప్రశ్నించారు. వైసీపీ హయాంలో అప్పటి సీఎం ఇంటి సమీపంలో జరిగిన గ్యాంగ్ రేపు ఘటన గురించి ప్రస్తావించారు. దిశ యాప్ అనేది గత




టీడీపీ ప్రభుత్వం ఫోర్త్ లైన్ పేరిట యాప్ తీసుకొచ్చిందని, దాన్ని కన్వెర్ట్ చేసి దిశ యాప్‌గా మార్చారన్నారు మంత్రి. దిశ చట్టం వచ్చిన తర్వాత చాలా మందిని పట్టుకున్నామని గత ప్రభుత్వం చెబుతోందని, అలాంటప్పుడు నేరాలు ఎందుకు పెరిగాయని సూటిగా ప్రశ్నించారు మంత్రి. లేని దిశ చట్టం గురించి మాట్లాడుతున్నారని, నిర్భయం చట్టం కింద కేసులు పెట్టడానికి ఎందుకు ముందుకు రాలేదన్నారు. కనీసం అమరావతిలో ల్యాబ్ లేకుండా చేశారన్నారు. ల్యాబ్ పూర్తయితే వుంటే నిందితులకు నాలుగైదు నెలల్లో శిక్షలు పడేవన్నారు. ఈ క్రమంలో మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ జోక్యం చేసుకున్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు హోం మంత్రి అనిత సరిగా సమాధానం చెప్పలేదని, రాజకీయ ఉపన్యాసం చేశారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు సరిగా లేవని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని విపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వెంటనే జోక్యం చేసుకున్న హోంమంత్రి అనిత.. దమ్ముంటే నిలబడాలంటూ వ్యాఖ్యానించారు. వినే ఓపిక లేక సభ నుంచి వాకౌట్ చేస్తున్నారని అన్నారు. మంత్రి వ్యాఖ్యలపై ఛైర్మన్ జోక్యం చేసుకున్నారు. మంత్రిగా ఉన్న మీరు దమ్ము, ధైర్యం అనే పదాలు వాడడం కరెక్ట్ కాదన్నారు. తప్పు తెలుసుకున్న హోంమంత్రి అనిత, క్షమాపణలు చెప్పారు.

# రాజకీయ పసికూన గా మారుతున్నారా ?



అమరావతి,శ్రీకాకుళం జిల్లా అంటేనే కింజరాపు ఫ్యామిలీ ఆధిపత్యం అని గట్టిగా చెప్పుకుని తీరాల్సిందే. అంతలా నాలుగు దశాబ్దాలకు పైబడి ఆ కుటుంబం ప్రభావితం చేస్తోంది. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా వారిదే హవా. బలమైన సామాజిక వర్గం నేపథ్యంతో పాటు టీడీపీకి కంచుకోటగా శ్రీకాకుళం జిల్లా ఉండడంతో కింజరాపు ఫ్యామిలీ పాలిటిక్స్ సక్సెస్ ఫుల్ గా సాగిపోతున్నాయి.దీనిని బాట వేసిన వారు కింజరాపు ఎర్రన్నాయుడు. నవ యువకుడిగా ఉన్నపుడే టీడీపీలో చేరి ఎమ్మెల్యేగా అయి ఆ మీదట తన రాజకీయ భవిష్యత్తుతో పాటు సోదరుడు అచ్చెన్నాయుడు రాజకీయాన్ని కూడా గాడిలో పెట్టిన వారు ఎర్రన్న. ఆయన దివంగతుల పన్నెండేళ్ళు గడచినా ఆయన ప్రభావం జిల్లా మీద టీడీపీ మీద చాలా ఉంది. ఇక అచ్చెన్నాయుడు కూడా దూకుడుగా రాజకీయం చేస్తూ అన్నకు తగిన తమ్ముడుగా నిలిచారు.ఇపుడు ఎర్రన్న కుమారుడు రామ్మోహన్ నాయుడు సరైన సమయానికి అందుకున్నారు. పిన్న వయసులో ఏకంగా కేంద్ర మంత్రిగా మోడీ కేబినెట్ లో చాన్స్ దక్కించుకున్నారు. ఇలా బాబాయ్ అబ్బాయ్ ఒకే టైం లో మంత్రులుగా ఉంటూ జిల్లాలో చక్రం తిప్పుతున్నారు. ఎమ్మెల్యేలు అంతా దాదాపుగా వారి కనుసన్ననలోనే ఉంటున్నారు.అయితే ఆముదాలవలసకు చెందిన ఎమ్మెల్యే కూన రవికుమార్ మాత్రం ఎన్నికల ముందు నుంచే కొంత దూరం అయ్యారని అంటున్నారు. ఆయనను జిల్లా టీడీపీ పదవి నుంచి తప్పించి పాతపట్నానికి చెందిన కలమట వెంకట రమణమూర్తికి ఇచ్చారు. అలా ఆయనను దగ్గరకు తీసుకుంటూనే పాతపట్నంలో మామిడి గోవిందరావుకు టికెట్ ఇప్పించుకున్నారుశ్రీకాకుళంలో మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ కుటుంబాన్ని పక్కన పెట్టి యువకుడు అయిన సర్పంచు గోండు శంకర్ కి టికెట్ ఇప్పించి గెలిపించుకున్నారు. ఇక జిల్లాలో వెలమలు తరువాత బలంగా ఉన్న కాళింగుల నుంచి అసంతృప్తి ఉందని గ్రహించి విప్ పదవిని ఇచ్ఛాపురానికి చెందిన ఎమ్మెల్యే బెందాళం శోక్ కి దక్కేలా చూశారు.ఈ మొత్తం పరిణామాలలో ఇబ్బంది పడుతున్నది కూన రవికుమార్ అని అంటున్నారు. ఆయనకు మంత్రి వర్గంలో కచ్చితంగా చాన్స్ దక్కుతుందని భావించారు. కానీ అలా జరగలేదు. దాంతోనే ఆయన తీవ్ర అసంతృప్తికి గురి అయ్యారని అంటారు. తన గన్ మెన్ లను కూడా ఆయన వెనక్కి పంపించారు అని ప్రచారం సాగింది. ఇక ఆయనకు విప్ పదవి అయినా దక్కుతుందని ఆశిస్తే అది కాస్తా అశోక్ కి వెళ్ళింది. టీటీడీ పాలకమండలి మెంబర్ గా అయినా ఇస్తారు అనుకుంటే ఆ చాన్సూ లేకుండా పోయింది. దాంతో కూనలో అసంతృప్తి పెరిగిపోతోంది అని అంటున్నారుఆయన తాజాగా అసెంబ్లీలో మాట్లాడుతూ డ్రైవర్ లేని బండిగా జీరో అవర్ మారింది అని చేసిన కామెంట్స్ అందులో నుంచే అని అంటున్నారు. దానికి ధీటుగా అచ్చెన్నాయుడు బదులివ్వడమూ అంతా చూశారు. ఇవన్నీ చూసిన వారు జిల్లా రాజకీయాల్లో కూన వర్సెస్ కింజరాపుగా వ్యవహారం సాగుతోందా అన్న చర్చలు చేస్తున్నారు. రాజకీయంగా బలమైన స్థిలో ఉన్న కింజరాపు ఫ్యామిలీ ముందు పసి కూనగా ఆయన మిగిలిపోతున్నారా అన్నది కూడా అంతా అనుకుంటున్న నేపథ్యం ఉంది.

# గల్ఫ్ దేశాల్లో కఠినంగా చట్టాలు..100 మంది విదేశీయులకు మరణ శిక్ష విధింపు



ఖతర్, గల్ఫ్ దేశాల్లో చట్టాలు చాలా కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా హత్య, డ్రగ్స్ సరఫరా, అత్యాచారం లాంటి నేరాలకు మరణ శిక్ష విధించబడుతుంది. దొంగతనం చేస్తే.. చేతి వేళ్లు, చేతులు, నరికివేయబడతాయి. ఈ శిక్షలు ముఖ్యంగా సౌదీ అరేబియా, ఖతర్ లాంటి దేశాల్లో తీవ్రంగా అమలు పరుస్తున్నారు. అక్కడి ప్రభుత్వాలు తమ దేశంలో నేరం జరగడాన్ని సహించవు. అయితే కొన్ని నేరాలకు మరణ శిక్ష విధించడంపై మానవ హక్కుల సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియాలో ఈ సంవత్సరం మరణ శిక్ష ద్వారా వధించబడిన విదేశీయుల సంఖ్య 100 దాటేసింది. ఈ గణాంకాలు చాలా భయంకరగా ఉన్నాయని బెర్లిన్ లోని యూరోపియన్ %-% సౌదీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం నవంబర్ 16 2024న సౌదీ అరేబియా దేశంలోని దక్షిణ నజ్రాన్ ప్రాంతంలో ఒక యెమెన్ దేశస్తుడిని శిరచ్ఛేదన ద్వారా మరణ శిక్ష అమలు పరిచారు. ఆ వ్యక్తి తమ దేశంలో అక్రమంగా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డాడని.. అతడు దోషిగా తేలినందుకు మరణ శిక్ష విధించామని సౌదీ ప్రభుత్వం ప్రకటించింది. నజ్రాన్ మరణించిన యెమెనీ వ్యక్తితో కలిపి 2024లో మరణ శిక్ష ద్వారా చనిపోయిన విదేశీయుల సంఖ్య 101 కి చేరిందని స్థానిక మీడియా రిపోర్ట్. 2023, 2022 సంవత్సరాలలో మరణ శిక్ష ద్వారా వధింపబడిన నేరస్తుల కంటే 2024 లో వధింపబడిన విదేశీ నేరస్తుల సంఖ్య మూడింతలకు చేరింది. గత రెండు సంవత్సరాలలో 34 మంది విదేశీ నేరస్తులు వధించబడ్డారు అని ఫ్రెంచ్ మీడియా ఎఎఫ్‌పి తెలిపింది. విదేశీ నేరస్తులను ఇంత పెద్ద సంఖ్యలో శిరచ్ఛేదన లాంటి క్రూర శిక్షలు వేయడం చాలా సీరియస్ అంశం అని ESOHR మానవ హక్కుల డైరెక్టర్ తాహా అల్ హజ్జీ అభిప్రాయపడ్డారు.అమ్నెస్టి ఇంటర్నేషన్నల్ రిపోర్ట్ ప్రకారం.. 2023లో విదేశీయులకు మరణ శిక్ష విధించిన దేశాల జాబితాలో చైనా, ఇరాన్ తరువాత మూడో స్థానంలో సౌదీ అరేబియా ఉండగా.. ఈ సంవత్సరం ఈ జాబితా సౌదీ అరేబియా ప్రథమ స్థానానికి చేరింది. ఇప్పటివరకు ఈ సంవత్సరంలో వధింపబడిన స్థానికులు, విదేశి నేరస్తుల సంఖ్య 274కు చేరింది. 2024 సంవత్సరం ముగిసేలోగా ఈ సంఖ్య 300 దాటుతుందని మిడిల్ ఈస్ట్ దేశాల్లో మరణ శిక్షలకు వ్యతరేకంగా పోరాడుతున్న జీద్ బస్‌యూనీ అనే మహిళా లాయర్ అభిప్రాయపడ్డారు. మరణ శిక్ష విధించబడిన విదేశీయుల కుటుంబ సభ్యులు అనుక్షణం భయం గుప్పిట్లో బతుకుతున్నారని ఆమె అన్నారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. మానవ హక్కులు పాటించడం లేదని సౌదీ అరేబియా ప్రభుత్వం చాలా కాలంగా విమర్శలు ఎదుర్కొంటూనే ఉంది. దీనివల్ల సౌదీలో విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులుఅయితే ఈ సంవత్సరం మరణ శిక్ష ద్వారా చనిపోయిన విదేశీయుల జాబితాలో ఎక్కువ శాతం పాకిస్తానీలున్నారు. ఈ జాబితాలో అత్యధికంగా 21 మంది పాకిస్తానీలు, 20 మంది యెమెనీలు, 14 మంది సిరియా పౌరులు, 9 మంది ఈజిప్ట్ దేశస్తులు, 8 మంది జోర్డాన్, 7 మంది ఇథియోపియా దేశానికి చెందినవారున్నారు. ఆ తరువాత సుడాన్, ఇండియా, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, ఎరిత్రియా, ఫిలిప్పీన్స్ పౌరుల సంఖ్య చూస్తే.. ప్రతి దేశం నుంచి ముగ్గురు చనిపోయారు. వీరిలో వధించబడిన 101 మందిలో 69 మంది డ్రగ్స్ అక్రమ రవాణా చేసిన నేరస్తులు. విదేశి నేరస్తుల కేసుల్లో న్యాయ విచారణ పారదర్శకంగా జరగడం లేదని మానవ హక్కుల కార్యకర్తలు ఆరోపణలు చేస్తున్నారు. వారికి తమ కేసు గురించిన కీలక సమాచారం కూడా చెప్పకుండా ఏకపక్షంగా మరణ శిక్ష విధించడం జరుగుతోందని చెబుతున్నారు. 2022 సంవత్సరంలో సౌదీ యువరాజు ఈ అంశంపై ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మరణ శిక్ష చాలా వరకు తగ్గించేశామని.. కేవలం హత్య, లేదా ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమైన నేరస్తులను మాత్రమే మరణ శిక్ష విధించడం జరుగుతోందని చెప్పారు. కానీ గణాంకాలు చూస్తే.. డ్రగ్స్ సరఫరా చేసినవారే ఎక్కువ శాతం ఉన్నారు.

### ప్రభుత్వ రంగ ఎస్‌బిఐ మరింత విస్తరణ

న్యూఢిల్లీ, బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సరసమైన ధరకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 11వ ఎస్‌బీఐ బ్యాంకింగ్ మరియు ఎకనామిక్స్ కాన్‌క్లేవ్ 2024లో సీతారామన్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా మరో 500 బ్రాంచీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో బ్యాంకు బ్రాంచీల సంఖ్య 23 వేలకు చేరుతుందన్నారు.

# నిజంగా సిగ్గు పడాల్సిన విషయం... లెక్కలతో తగులుకున్న షర్మిల!

అమరావతి,ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ను తలుపుచెక్కతో కొడుతూ.. కూటమి ప్రభుత్వాన్ని తమలపాకుతో కొడుతున్నారు అనే విమర్శలను సొంతం చేసుకున్న షర్మిల.. ఈసారి ఇరుపక్షాలకూ ఫుల్ డోస్ ఇచ్చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులపై ఏపీ అసెంబ్లీలో జరిగిన కీలక చర్చపై లెక్కలు ప్రస్థావిస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అవును... మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా... గత 10ఏళ్లలో ఏపీ పాలకులు రాజకీయాలపై పెడుతున్న శ్రద్ధ.. మహిళల రక్షణపై పెట్టడం లేదంటూ ఫైర్ అయ్యారు. అసెంబ్లీలో మహిళల రక్షణ, దాడుల విషయంపై జరిగిన చర్చపై ఎక్స్ వేదికగా గట్టిగా స్పందించారు.మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘయిత్యాలను అరికట్టడంలో గత 10 ఏళ్లుగా టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని.. తాజాగా శాసనమండలిలో జరిగిన చర్చే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్న షర్మిల... 2014 నుంచి 2024 వరకూ.. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగినట్లు చెప్పిన కేసుల లెక్కలను ప్రస్థావించారు.2014-2019లో 83,202 కేసులు నమోదైతే.. 2019-2024లో 1,00,508 కేసులు నమోదయ్యాయని.. అంటే.. తమ పాలనలో కంటే వైసీపీ హయాంలోనే 20 శాతం ఎక్కువ కేసులు అని టీడీపీ.. లేదు, కుటమి వచ్చాకే రోజుకు సగటున 59 అత్యాచారాలు నమోదు అని వైసీపీ మహిళల మానప్రాణాల మీద రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.అంటే... ఏది ఏమైనా గడిచిన 10 ఏళ్లలో సుమారు 2 లక్షల కేసులు నమోదు అయ్యాయంటే.. మహిళలకు భద్రత కల్పించడంలో మన రాష్ట్రం ఎక్కడుందో అర్థమవుతుందని.. మహిళలపై క్రైమ్ రేటు అరికట్టలేని



వైసీపీ, టీడీపీలు రెండూ దొందూ దొందే అని.. ఇది నిజంగా సిగ్గు పడాల్సిన విషయం అని, సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం అంటూ షర్మిల విరుచుకుపడ్డారు.ఇదే సమాంలో... నిర్భయ, దిశ లాంటి చట్టాలు పేరుకే తప్ప అమలుకు నోచుకోలేదని అన్నారు. మహిళలపై వికృత చేష్టలకు పాల్పడితే 40 రోజుల్లో కఠిన శిక్షలు అని చంద్రబాబు.. దిశ చట్టం కింద 20 రోజుల్లోనే ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని జగన్ మహిళల చెవుల్లో కాలీఫ్లవర్లు పెట్టారు తప్ప.. చట్టాలను అమలు చేసిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు.చట్టాల పేరు చెప్పి, భద్రతకు పెద్ద పీట అంటూ ఆర్భాటపు ప్రచారాలు తప్ప.. గత 10 ఏళ్లలో ఓ ఒక్క నేరస్థుడికి కఠిన శిక్షలు పడలేదని.. కేసులు ఛేదించాల్సిన పోలీసులను కక్ష సాధింపు రాజకీయాలకు వాడుతున్నారని.. అభివృద్ధిలో చివరి స్థానం.. మాదకద్రవ్యాల వాడకం, మహిళలపై అఘాయిత్యాల్లో ప్రథమ స్థానం ఏపీది అంటూ షర్మిల విమర్శించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com